నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 04 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై అవగాహన

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, మహిళా సంఘాల అధ్యక్షురాలతో ఎంపీడీవో, ఎంఈఓ, పీఆర్ఏఈ ఆధ్వర్యంలో బుధవారం అవగాహనా సమావేశం నిర్వహించారు. ఇన్చార్జ్ ఎంపీడీఓ, ఎంఈఓలు ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై, మౌలిక వసతులు, తాగునీరు, టాయిలెట్లతో పాటు మిగతా సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అవగాహన కల్పించారు. నిధులు రాగానే సమస్యలు పరిష్కరించుకోవాలని చేసుకోవాలని పాఠశాల హెచ్ఎంలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ మారుతి రాథోడ్, పీఆర్ ఏఈ క్రిష్ణ, ఐకేపీ ఏపీఎం కుమార్, పాఠశాలల హెచ్ఎంలు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నవతెలంగాణ-రాయపోల్



రాయపోలు మండల కేంద్రానికి చెందిన దివంగత ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ కుమారుడు బీఆర్ఎస్ నాయకులు సతీష్- మమత వివాహ వేడుకలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కొడకండ్ల గ్రామంలో బుధవారం హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో తొగుట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, నాయకులు విష్ణు, నవీన్, స్వామి, అజయ్, బాలకృష్ణ, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వడదెబ్బకు దూరంగా ఉందాం

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో తీవ్రమైతున్న ఎండలు , వేడిగాలుల కారణ ంగా ప్రజలు వడదెబ్బకు గురైయ్యే ప్రమాదం ఉన్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లో వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే గోడ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ వడదె బ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల మధ్య బయటకు రావొద్దని.. ఒక వేళ తప్పని సరిగా బయటకు వెళ్ళవలసి వస్తే, తలపై టోపీ, రూమాల్, ఛత్రి లాంటివి ధరించాలన్నారు. కాళ్లకు చెప్పులు ధరించా లని, తరచూ నీళ్ళు తాగాలని, వేళకు భోజనం చేయాలన్నారు. వడదెబ్బకు గురియైన వ్యక్తిని నీడలోనికి తీసుకు వెళ్లి తడి బట్టతో శరీరాన్ని తుడవాలని, కొబ్బరి నీళ్ళు , ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రవాన్ని తాగిం చాలని సూచించారు. తీవ్రమైన వడదెబ్బకు గురైన వ్యక్తిని 108 వాహన సాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నారు. అంతేకాక లేతరంగు నూలు దుస్తులనే ధరిం చాలని, మత్తు పానీయాలు సేవించొద్దని, మసాలాతో కూడిన ఆహర పదార్థాలు భుజించొద్దని, శుభ్రమైన తాగు నీటినే తీసుకోవాలన్నారు. కూల్డ్రింక్, కాఫీ, టీ చక్కెర అధికంగా ఉన్న పానీయాలు తాగొద్దన్నా రు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.గాయత్రి దేవి మాట్లాడుతూ.. జిల్లా అంతటా ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు అవగా హన కల్పించి తగు జాగ్రత్తలు తెలియజేస్తున్నామ న్నారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగ న్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాటు చేశా మన్నారు. ఇందుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో అన్ని ఏరా ్పట్లు పూర్తి చేశామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉపకేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీదావఖానాలు, పల్లె దవాఖానాల్లో వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశాంక్ దేశ్ పాండే, సీనియర్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.



నూతన విద్యా విధానం చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట

నూతన విద్యా విధానం 2020 చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణం ప్రెస్ క్లబ్ లో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ శాస్త్రీయ విద్యా విధానం కావాలని చెప్తుందని, దీనికి పూర్తి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో మూఢనమ్మకాల పేరుతో అశాస్త్రీయమైన విద్యను పాఠ్య పుస్తకాల్లో ప్రచురింపజేస్తోందన్నారు, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంటుందని చెప్తారు కానీ, ఆ తరగతి గదుల్లోనే మూఢనమ్మకల విద్యను నేర్చుకున్న విద్యార్థులు శాస్త్రీయంగా ఎలా ఆలోచించగలుగుతారని ప్రశ్నించారు. దేశంలో విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటాలు చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్, ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, ఆముదల రంజిత్, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్ , నాయకులు ప్రవీణ్, భారత్, ప్రణయ్, ప్రవీణ్, అరుణ్, షారుక్, మధు తదితరులు పాల్గొన్నారు.



పశువుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మునిపల్లి

రైతులు వేసవిని దృష్టిలో ఉంచుకొని పశువుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని బూసారెడ్డిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులకు బుధవారం టీకాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వ్యాధి సోకకుండా రైతులు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని.. పశువుల పాపని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గాలి సోకిన పశువు యొక్క జల్లు ఇంకొక పశువుకు అంటతే.. ఇంకో పశువుకు కూడా వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి వ్యాధి సోకిన పశువులను ఇతర పశువులకు దూరంగా ఉంచాలన్నారు. ఇదివరకు మండలంలో కొన్ని గ్రామాల్లో ఇంజక్షన్ చేశామని.. ఇంకా కొన్ని గ్రామాల్లో చేయాల్సి ఉందన్నారు. పశువుకు వ్యాధి సోకితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది రైతులు ఉన్నారు.



కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతి

నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మారబోయిన పరశురాములు అన్నారు. కొండపాకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అన్నారు. ఆయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సిర్సనగండ్ల గ్రామానికి చెందిన వెంకటేశ్ గౌడ్ , రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన అల్లెపు యాదగిరిలకు కిసాన్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గణపతి రెడ్డి ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఎస్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శిలు కొమ్ము భానుచందు , కుంచెం రవి తదితరులు ఉన్నారు.

ఆక్రందనలు... ఆర్తనాదాలు

- ఎస్‌బీ ఫ్యాక్టరీలో భారీ పేలుళ్లు
- ఏడుగురు మృతి
- మృతుల్లో కంపెనీ ఎండీ శర్మ, ముగ్గురు ఉద్యోగులు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం
- సంఘటనా స్థలం సందర్శన మంత్రి సురేఖ...
- ఎమ్మెల్యే, పలువురు నాయకులు
- నెల రోజుల్లో వరుస ప్రమాదాలు... 15 మంది కార్మికుల మృతి
- తనిఖీలు పట్టని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/హత్నూర







'ఎటు చూసినా క్షతగాత్రుల అహకారాలు.. తునా తునకలైన మృతదేహాలు. దట్టమైన పొగల సెగలు.. ఎగసిపడిన అగ్నికీలలు. భయకంపితమైన వాతావరణం మధ్య ఘోషించిన ఆక్రందనలు... ఆర్తనాదాలు' ఇదీ..! ఎస్‌బీ ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న హృదయ విదారకర ఘోర సంఘన.

ఎస్‌బీ ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో బాయిలర్, రియాక్టర్ పేలి బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. హత్నూర మండలం చందాపూర్ శివారులో ఉన్న ఎస్‌బీ ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. కంపెనీ డైరెక్టర్ రవిశర్మ, ప్రొడక్షన్ ఇంచార్జీలు సుబ్రమణ్యం, దయానంద్, మెయింటెనెన్స్ ఇంచార్జీ సురేష్ పాల్‌గా గుర్తించారు. మిగతా మృతుల శవాలు మంటల్లో ఖాలిపోవడం, ముక్కలు ముక్కలవడంతో గుర్తించాల్సి ఉంది. 30 మంది వరకు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్ని వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రితో పాటు స్థానిక ఎంఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన సమాచారం తెలిసిన వెంటనే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైర్ ఇంజన్లతో వచ్చి మంటల్ని ఆర్పేందుకు ప్రయత్నించారు. రాత్రి అయ్యాక మంటలు అదుపులోకి రాలేదు. ఫ్యాక్టరీలో పని జరుగుతున్న సమయంలో బాయిలర్‌లో మంటలేర్పడినట్లు చెబుతున్నారు. ఆ మంటలు ఎగసిపడి రియాక్టర్‌పై పడడంతో పేలుళ్లు సంభవించాయి. బాయిలర్, రియాక్టర్ రెండూ పేలడంతో భారీ పేలుళ్లు సంభించడంతో అక్కడ ఉన్న కార్మికులతో పాటు కంపెనీ ఉద్యోగులు సైతం అక్కడికక్కడే విగత జీవులై పడిపోయారు. దట్టమైన పొగ కమ్ముకుని అగ్ని మంటలు ఎగసి పడడం, రియాక్టర్ పేలుడుతో భారీ శబ్దాలతో కూడిన ప్రమాదం సంభవించడంతో పదుల సంఖ్యలో కార్మికులు దెబ్బలు తగిలి గాయాలపాలయ్యారు. పేలుళ్లల వల్ల రేకులు, ఇతర వస్తువులు ఎగిరిపడ్డాయి. వందల మీటర్ల దూరం శవాలు ఎగిరిపడ్డాయి. చాలా మంది శరీర బాగాలు తెగిపడ్డాయి. మృతుల కాళ్లు, చేతులు, తల, శరీరం తెగిపడ్డ పరిస్థితి. బలమైన దెబ్బలు తగిలి, మంటల్లో కాలిపోయిన పలువురు కార్మికులు తమను రక్షించాలంటూ అర్తనాదాలు చేశారు. భయానక వాతావరణం నెలకొనడంతో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో క్షతగాత్రులు అహకారాలు చేశారు. పేలుళ్ల వల్ల పొగమబ్బులు కమ్మడంతో పరిస్థితిని చూసేందుకు వెళ్లిన కంపెనీ డైరెక్టర్ రవి శర్మ, ఇతర ఉద్యోగులు సైతం దుర్మరణం పొందారు. రియాక్టర్ భారీ పేలుడు వల్ల మూడు కంపెనీ భవనాలు శిథిలమయ్యాయి. వందల మీటర్ల దూరం రేకులు ఎగిరిపోయి పడడంతో పలువురికి గాయాలయ్యాయి.

అహకారాలు...ఆందోళన

కంపెనీలో జరిగిన ప్రమాదంతో పలువురు మరణించడం, చాలా మంది గాయాలపాలైన సంఘటన తెలిశాక వేలాది మంది అక్కడికి చేరుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఇంజన్లు వచ్చి మంటల్ని ఆర్పేందుకు సిబ్బంది ప్రయత్నించింది. భారీ పేలుళ్ల వల్ల మంటలు అదుపులోకి రాలేదు. రాత్రి 9 గంటల వరకు మంటల్ని ఆర్పాల్సి వచ్చింది. ప్రమాదంలో ఏడుగురు మరణించడం, శవాలను గుర్తించి బయటికి తీసుకొచ్చారు. అనేక మంది రక్తం ముద్దై కనిపించడంతో అక్కడ అహకారాలు, ఆర్తనాదాలు, ఆక్రందనలు వినిపించాయి. వేలాది మంది జనం అక్కడికి చేరుకుని సంఘటన గురించి ఆరా తీశారు. ఎస్పీ రూపేష్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. దట్టమైన పొగ మబ్బులు కమ్మి మంటలు పండుల సండడంతో అక్కడ ఎంత మంది మంటల్లో చిక్కుకున్నారో... ఎంత మంది చనిపోయారో తెల్వని పరిస్థితి. పేలుళ్లు కాస్త తగ్గాక సహాయక చర్యలకు దిగారు.

యాజమాన్యాల నిర్లక్ష్యం

కెమెకల్ ఫ్యాక్టరీల్లో తరచూ ప్రమాదాలు జరగడానికి యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుంది. ఈ నెల రోజుల వ్యవధిలోనే మూడు కెమెకల్ ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు జరిగి 15 మంది వరకు కార్మికులు చనిపోయాయి. ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో కూడా బాయిలర్, రియాక్టర్ల వద్ద నైపుణ్యం లేని సిబ్బందితో పనిచేయిస్తున్నట్లు తెలుస్తుంది. నైపుణ్యం ఉన్న సిబ్బందికి డిమాండ్ ఉండడంతో తక్కువ వేతనాలతో సాధారణ కార్మికుల్ని పెట్టి పనిచేయిస్తున్నారు. దీని వల్లనే నైపుణ్యం, అనుభవంతోపాటు సేఫ్టీ మెజంమెంట్స్ లేకపోవడం వల్లనే ఎస్‌బీ ఆర్గానిక్స్‌లో ఘోర పేలుళ్లు సంభవించినట్లు చెబుతున్నారు. ఏదైన చిన్న ప్రమాదం ఏర్పడితే వెంటనే నివారణ చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే అవకాశముంటది. కెమెకల్ ఫ్యాక్టరీల్లో రియాక్టర్లు పేలడం సర్వసాధారణంగా మారింది. అయినా సరే యాజమాన్యాలు ఏలాంటి జాగ్రతలు తీసుకోవడంలేదు. విచిత్రమేమిటంటే ఇతర కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో కార్మికులు మాత్రమే చిక్కి మరణించిన సంఘటనలున్నాయి. ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో మాత్రం కంపెనీ డైరెక్టర్, మరో ముగ్గురు ముఖ్యమైన ఉద్యోగులు సైతం మరణించారు. 25 రోజుల క్రితమే హత్నూర మండలంలోని గుండ్లమాచనూరులో ఉన్న కోలాండ్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి నలుగురు కార్మికులు మరణించారు.

పలువురు సందర్శన..





ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి కొండాసురేక, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఇతర కాంగ్రెస్ నాయకులు ఎస్‌బీ ఫ్యాక్టరీని సందరిశించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రాణ, ఆస్తి నష్టాం గుర్తించి ఆరా తీశారు. ప్రభుత్వ పరంగా సహాయ చర్యలు చేపడతామని తెలిపారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు కూడా సందర్శించారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టడంతో పాటు మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు శ్రీరాములు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రుల్ని పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలా కార్మికుల కుటుంబాల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంపై సమగ్రమైన విచారణ జరిపించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు కలెక్టర్ చొరవ చూపి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుల్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల్ని ఆదేశించారు.

మెదక్‌లో పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దాం

- కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండి
- మెదక్ పార్లమెంట్ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిలు, శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో గల ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం నిర్వహించిన మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహానేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని.. ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని.. ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాటా శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో మట్టెలు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ యూత్ సిద్దిపేట ఆధ్వర్యంలో మౌనిక వివాహానికి తోట నరసింహులు శ్యామల దంపతుల సహకారంతో పుస్తే మట్టెలు, చీర అందజేసినట్లు వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ అరవపల్లి హరి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రవి, విశ్వం, దుర్గయ్య, శ్రీనివాస్, శివ సంతోష్, తోట మణి పవన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మసమాజ్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట

ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు సమక్షంలో సిద్దిపేట జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్మిక విభాగం , లీగల్ సెల్ ఇన్చార్జి కర్రోల్ల రవిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా బోయిని సదన్, ఉపాధ్యక్షులు, మీడియా బాధ్యులుగా రేగట్ల చందు, ప్రధాన కార్యదర్శిగాయాదగిరి, కార్యదర్శులుగా దుబ్బాక బుగ్గరాజు, పెద్దమాతరి లక్ష్మణ్, కోశాధికారిగా వొద్దిరాల సతీశ్, సహాయ కార్యదర్శిగా చంచల ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్యాగ సుమన్, జోగు అనిల్, కట్ల అంజిబాబు, ముస్త్యాల శ్రీకాంత్, ఎర్రోళ్ల దీపక్, నందు, రాజు, కేశపాక కనకమల్లేశం ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును గెలిపించి రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా ఇద్దాం

- మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ
- విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయాలని సూచన

నవతెలంగాణ-పటాన్‌చెరు



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని రాష్ట్ర మంత్రి మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ కొండా సురేఖ పిలుపు నిచ్చారు. మండలంలోని చిట్కుల్‌లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను బలపరుస్తూ కాంగ్రెస్ శ్రేణులతో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంటు స్థానం ప్రత్యేకమైనదని, ఈ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గ ఉందని.. అలాగే ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీశ్‌రావు నియోజకవర్గం కూడా ఉందన్నారు. దీంతోనే ఈ సెగ్మెంట్‌ను కాంగ్రెస్ పార్టీ సవాల్‌గా తీసుకొని ముందుకు వెళ్తుందన్నారు. ఇందుకోసం నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలు భారీ ఎత్తున జరిగాయని, అవి ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. ప్రస్తుతానికి బీఆర్ఎస్‌ను లిక్కర్, ఫోన్ టాపింగ్ కేసులు వెంటాడుతున్నాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే, బీఆర్ఎస్ కుటుంబం లాభపడిందన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు శ్రీకృష్ణ జన్మస్థానానికి చేరుకుందని, ఇక ఫోన్ టాపింగ్ కేసులో తీగలాగితే డొంక కదిలిన చందంగా అనేక విషయాలు బయటకు రావడం మీడియా కథనాల ద్వారా తెలుస్తోందన్నారు. ప్రస్తుతానికి పొలం బాట పట్టిన మాజీ సీఎం కేసీఆర్, ఆనాడు కొండగట్టులో జరిగిన బస్సు ప్రమాద ఘటన స్థలానికి వెళ్లి పరామర్శించిన వారిలో కేసీఆర్ కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంతమంది ఉన్నారో ? చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలుతో. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం వచ్చిందన్నారు. ఈ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, మెదక్ జిల్లాలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులకు బుద్ధిచెబుతూ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుని.. సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీఎస్ఐఐసి చైర్మన్, సంగారెడ్డి జిల్లా డీసీసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి,పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధా, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ నర్సిరెడ్డి,మెదక్ రోహిత్, సిద్దిపేట్ పూజల హరికృష్ణ, డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను, అవకాశవాదులను ఓడించాలని, భువనగిరి పార్లమెంటు స్థానంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశాన్ని సిద్దిపేటలోని జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క చుక్క రాములు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం)ను గెలిపించా లన్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట మండలాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థికి అత్యధిక ఓట్లు వేసే విధంగా కార్యకర్తల కృషి చేయాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భువనగిరి పార్లమెంటు పరిధి మొత్తం వీరోచిత పోరాటం సాగించిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని అన్నారు. పోరాట వారసత్వం కలిగిన చైతన్యవంతులైన ఓటర్లు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి పోరాడే గొంతుకను పార్లమె ంటుకు పంపించాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో పేద ప్రజల పైన అనేక భారాలు మోపి నడ్డి విరిచిందన్నారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే విధంగా మోడీ విధానాలు చేపడుతున్నారని, కార్మికులు రైతులు పేదల పైన మోయలేని భారాల మోపుతూ పేదరికం పెంచి పోషించారని అన్నారు. లౌకిక దేశమైన భారతదేశంలో కులాల మతాల మధ్య వైషమ్యాలు సృష్టించి లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గోడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బద్దిపడే కష్టారెడ్డి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, తిప్పారపు శ్రీనివాస్, తాడూరి రవీందర్, అత్తిని శారద, సింగిరెడ్డి నవీన, దాసరి ప్రశాంత్, తాటికొండ రవి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఉప సర్పంచ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కోహెడ మండలం పోరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సుంచు రంజిత్ బుధవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ కార్యకర్తల సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండలాధ్యక్షులు గంగం మదు సుధన్‌రెడ్డి, శ్రీనివాస్, గుగులోతు శుక్ర ,మాజీ సర్పంచ్ షేక్ అలీ, సీనియర్ నాయకులు ఆసర్ల ఎల్లయ్య , రాజారాం, సంచురాజు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని కానుకుంట, గుమ్మడిదల, నల్లవల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో బుధవారం మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పౌర సరఫరాల సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి ఐకెపి ద్వారా రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. దళారి వ్యవస్థను పూర్తిగా రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు రాములు, పద్మ, శ్రీనివాస్ చారి, మహిళలు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. గ్రామంలోని ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, అక్సనీపల్లి పిఏసిఎస్ చైర్మన్ జీ. నరేందర్ రెడ్డి, డాకూర్ గ్రామ మాజీ సర్పంచ్ కళాలి పూజా రమేష్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు శివరాజ్, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, డాకురి శంకర్, రంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మెట్టుకుంటతాండాకు చెందిన రాజు నాయక్ కూతురు, ఇందిరానగర్‌తాండా లక్ష్మణ్ నాయక్ కూతురు వివాహ కార్యక్రమాలకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు సుల్తానాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గంగామణి నర్సింలు కుమారుడి నామకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, తాండా ప్రజలు, ఉపసర్పంచ్ నాగ భూషణం, నాయకులు యేసయ్య, తుకారం, రాజు, నాగయ్య, లింగయ్య పాల్గొన్నారు

ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ
- పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు నేతృత్వంలో కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమై జేషన్ ప్రక్రియ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్స్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్‌పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని నారాయణఖేడ్, అందోల్ (ఎస్‌సి), జహీరాబాద్, సంగారెడ్డి, పఠాన్ చెర్వు సెగ్మెంట్స్ వారీగా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 1616 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40 శాతం వి.వి.ప్యాట్‌లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామన్నారు. జిల్లాలోని ఐదు సెగ్మెంట్స్ లో గల 1616 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్‌లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో 298 పోలింగ్ కేంద్రాలకు 372 కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, 417 వివి ప్యాట్‌లను, అందోల్ (ఎస్‌సి), నియోజకవర్గానికి 313 పోలింగ్ కేంద్రాలకు, 391కంట్రోల్ యూనిట్‌లు, 391బ్యాలెట్ యూనిట్లు, 438 వివి ప్యాట్‌లను, జహీరాబాద్ నియోజక వర్గం పరిధిలో 313 పోలింగ్ కేంద్రాలకు 391 కంట్రోల్ యూనిట్లు,391 బ్యాలెట్ యూనిట్లు, 438 వి వి ప్యాట్ లు, సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలో 281 పోలింగ్ కేంద్రాలకు 351 కంట్రోల్ యూనిట్లు,351 బ్యాలెట్ యూనిట్లు,393 వివి ప్యాట్‌లు, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలో 411 పోలింగ్ కేంద్రాలకు 513 కంట్రోల్ యూనిట్లు, 513 బ్యాలెట్ యూనిట్లు, 575 వివి ప్యాట్ లు, మొత్తం 2018 సియు లు, 2018 బీయులు, 2216 వివి ప్యాట్‌లు కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్‌కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందన్నారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్‌ఓ పద్మజారాణి, ఆర్‌డీఓలు వసంత కుమారి, రాజు, పాండు, కలెక్టరేటు ఏఓ పరమేశ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అంథోని, సీపీఐ (ఎం) నుండి మాణిక్, భారతీయ జనతా పార్టీ నుండి విష్ణు, బీఆర్ఎస్ నుంచి తారాసింగ్, ఈడీఎం ఉదయ్, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట తహసీల్‌లో ఎమ్మెల్యే తనిఖీ

నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో మండల తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా తహసీల్దార్‌తో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బంది హాజరు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అన్నారు. అధికారులు ప్రజా పాలనను అలుసుగా తీసుకొని ఉద్యోగానికి, డ్యూటీలకు సక్రమంగా హాజరు కావడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. విధులకు హాజరుకాని ఉద్యోగులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ప్రజలు మండల కార్యాలయానికి వస్తే ఒక్క అధికారి కూడా ఉండకపోవడం ఏంటని తహసీల్దారేను ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రజల నుంచి డబ్బులు అడగడం, తీసుకోవడం గానీ తమ దృష్టికి వస్తే.. సంబంధిత అధికారులను సస్పెండ్ చేయిస్తానని హెచ్చరించారు.



కాంగ్రెస్‌లో చేరిన న్యాల్కకల్ ఎంపీపీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు ఆఫీసులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల నాయకుల సమక్షంలో న్యాల్కల్ మండల ఎంపీపీ అంజమ్మ, ఆమె తనయుడు రత్నం కలిసి కాంగ్రెస్‌లో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రోజురోజుకు కాంగ్రెస్‌లో చేరికలు పెరుగుతుండడంతో.. స్థానిక నాయకత్వం సంతోషం వ్యక్తం చేస్తున్నది. బీఆర్ఎస్‌ను వీడి ఎంపీపీ అంజమ్మ కాంగ్రెస్‌లో చేరడంతో.. స్థానిక నాయకులు సంతోషంలో స్వీట్లు తినిపించుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గంగ్వార్ బలరాం రెడ్డి, వెంకట్ రెడ్డి, రంజిత్, డా.అశోక్, సునీల్ తదితరులున్నారు.

ప్రతీ ఫ్రేమ్‌కు 'లైంటిగ్ ఓ ఆత్మ'

నవతెలంగాణ-పటాన్‌చెరు





సినిమాటోగ్రఫీలో లైటింగ్ కీలక భూమిక పోషిస్తుందని, మానసిక స్థితి, భావోద్వేగాలను ప్రభావితం చేయగలదని, ప్రతీ ఫ్రేమ్‌కు లైటింగ్ ఆత్మగా పనిచేస్తుందని, కథను చెప్పడంలో సహకరిస్తుందని ప్రముఖ ఫోటోగ్రఫీ డైరెక్టర్ (డీవోపీ), వర్చువల్ సినిమాటోగ్రాఫర్ జగదీష్ బొమ్మిశెట్టి అన్నారు. అవుచర్ ఇండియా సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ఎచ్ఎస్) లోని మీడియా స్టడీస్, విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 'సినిమాటిక్ లైటింగ్'పై బుధవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. అందులో ముఖ్య వక్తగా పాల్గొన్న జగదీష్ చలనచిత్ర నిర్మాణంలో లైటిం గ్‌లోని చిక్కులను విద్యార్థులకు వివరించి చెప్పారు. ఇందు లో పాల్గొన్న వారి నైపుణ్యాలను మెరుగుపరచడ ంతో పాటు సినిమా ప్రయోజనాల కోసం లైటింగ్ డిజైన్‌లోని సూక్ష్మ నైపుణ్యాలను ప్రదర్శించి చూపారు. వాస్తవిక ఉదాహరణల ద్వారా, ప్రయోగాత్మక కార్యకలాపాల ద్వారా విద్యార్థులు తమ ఫిల్మ్ ప్రాజెక్టుల కోసం లైటింగ్ ఎలా వినియోగించాలో తెలుసుకున్నారు. ఈ వర్క్‌షాప్, లైటింగ్ వర్క్స్ వివిధ అంశా లను సృజించడంతో పాటు ఇంటెలిజెంట్ లెట్టింగ్ పద్ధతులు, కలర్ గ్రేడింగ్ వంటివి వివరించారు. దృశ్యమానంగా ఆకర్షణీయమైన కథనాలను రూపొందించడంలో సమగ్ర మార్గ దర్శనాన్ని అందించారు.తొలుత, జీఎస్‌హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశా లను ప్రారంభించారు. జగదీష్‌తో పాటు అవుచర్ ఇండియా ప్రాంతీయ సేల్స్ మేనేజర్ షైన్ మధులను ఆయన సత్కరిం చారు. ఈ వర్క్‌షాప్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సుజీవన్ కుమార్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా నందిని సంప్రదాయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన డీఆర్‌డీఓ

- డబ్బులు రావడం లేదని కూలీల మొర

నవతెలంగాణ-ఝరాసంగం



ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న పనులను డీఆర్డీఓ ఎం.జ్యోతి బుధవారం పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంతోపాటు కుప్పానగర్ గ్రామ శివారులో కూలీలు చేపడుతున్న పనులను పరిశీలించి వారితో మాట్లాడారు. పొద్దున ఎన్ని గంటలకు పనులకు చేరుకుంటున్నారు? తిరిగి ఎన్ని గంటలకు వెళ్తున్నారు? రోజు ఎంత డబ్బులు వస్తున్నాయి? అని తెలుసుకున్నారు. చాలామందికి కూలీ డబ్బులు ఖాతాల్లో జమ కావడం లేదని డీఆర్‌డీఓ దృష్టికి తీసుకువచ్చారు. కాగా ఈ డబ్బుల విషయంపై రాష్ట్రవ్యాప్తంగా చాలా పెండింగ్‌లో ఉన్నాయని.. అందరికీ ఒకేసారి ఖాతాలలో జమ చేస్తామని ఆమె బదులిచ్చారు. అనంతరం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఎంపీడీవో సుధాకర్, ఏపీఓ రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులున్నారు.

మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించాలి

- ఎన్నికల కోడ్ పేరుతో మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులను వెంటనే తొలగించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మహనీయుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఎన్నికల కోడ్ పేరుతో మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులను వెంటనే తొలగించాలి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) సంగారెడ్డి మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.అశోక్ మాట్లాడుతూ.. ప్రతీయేడు 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 11వ తేదీన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేవారని.. ఈయేడు కూడా మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించాలన్నారు. అలాగే దేశవ్యాప్త సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారని.. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలకు సామాజిక ఉద్యమ నాయకుల విగ్రహాలకు కూడా ముసుగులు వేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. మహనీయుల విగ్రహాలకు ముసుగులు తొలగించాలన్నారు. అనంతరం నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. సంగారెడ్డి మండల అధ్యక్షులుగా కొత్తపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా దివాకర్, పెంటయ్య, కార్యదర్శిగా బి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా అశోక్, సాగర్‌లను ఎన్నుకున్నారు.

నిన్న బీజేపీలో.. నేడు బీఆర్ఎస్‌లో

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని బీబీపేట గ్రామానికి చెందిన కొందరు బీఆర్ఎస్ నాయకులను మంగళవారం రోజున బీజేపీ నాయకులు మాట్లాడుదాం అని పిలిచి.. మభ్యపెట్టి బలవంతంగా బీజేపీలో చేర్పించుకున్నారని.. దాంతో వారు తిరిగి బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులను మాట్లాడుకుందాం రండి అని పిలిచి.. మోసపూరితమైన ధోరణితో కావాలనే లేనిపోని మాటలు చెప్పి బలవంతంగా బీజేపీ కండువాలు కప్పినట్టు చెప్పారు. దాంతో వారు తిరిగి తన స్వగ్రామమైన ఖానాపూర్ కేలో బుధవారం తిరిగి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నట్టు చెప్పారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరు కూడా పార్టీని వీడకుండా.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కిషన్ రెడ్డి, మల్ రెడ్డి, బాల్రెడ్డి, కిరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట

ఆన్‌లైన్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని జోగిపేట ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అందోల్‌లోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత, రక్షణ, సైబర్‌క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. యువత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్నెట్ వాడకం ఎక్కువైందన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థినీలు, మహిళలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని ఆన్‌లైన్‌లో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళలకు, విద్యార్థినీల రక్షణ కోసం షీ టీంలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గౌసోద్దీన్, హెచ్ఓడి రాంచెందర్, లెక్చరర్లు మంగీలాల్, మేరీమాత, ప్రవీణ, మానస,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

నవతెలంగాణ-కంగ్టి



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఈనెల 14న ఘనంగా నిర్వహించాలని.. తడ్కల్ కేంద్రంగా పరిసర 14 గ్రామాలతో ఏర్పడిన షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సమాజ్ కమిటీ అధ్యక్షులు ముత్యాల సాయిలు పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్14న కళాకారుల బృందం ఏర్పాటు చేయడం జరిగిందని.. కంగ్టి, తడ్కల్ పరిసరాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోతుల పోతుల సంజీవులు, ప్రధాన కార్యదర్శి గైని మారుతి, గైని జైపాల్, కేసరి గోపాల్, బాయిదొడ్డి సాయిలు, శ్రీపతి, గంగారాం, జలీల్, భీమయ్య రాజు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల పక్షాన నిలబడతా

- ట్రేడ్ యూనియన్ నాయకుడు గడీల శ్రీకాంత్ గౌడ్
- మైక్రోబ్యాక్స్ పరిశ్రమలో కుదిరిన నూతన వేతన ఒప్పందం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల పక్షానే ఎల్లప్పుడూ ఉంటానని ట్రేడ్ యూనియన్ నాయకుడు గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నందిగామ శివారులో గల మైక్రోబ్యాక్స్ పరిశ్రమలో గల కార్మికులకు నూతన వేతన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు డిసీఎల్ సమక్షంలో పరిశ్రమ యజమాన్యం, యూనియన్ సమక్షంలో నూతన వేతన ఒప్పందం జరిగింది. ప్రస్తుతం ఉన్న వేతనంపై అదనంగా మూడుండ్లకు గాను ఇంక్రిమెంట్ రూ.9,000 కు పెంచాలని పరిశ్రమ యాజమాన్యంతో ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గడీల శ్రీకాంత్ గౌడ్ చర్చించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని డిసీఎల్ సమక్షంలో నూతన వేతన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన్నే ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైక్రోబ్యాక్స్ పరిశ్రమ జనరల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, మైక్రోబ్యాక్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం, ఉపాధ్యక్షుడు కే.రాజు, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ యల్.సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ మహేందర్ రెడ్డి, ఈసీ మెంబర్స్ వేంకటేశం, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

సాయిధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 97 వర్థంతి సందర్భంగా బుధవారం స్థానిక క్లాక్ టవర్ వద్ద జోగిపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బిర్ల శంకర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కురుమల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఆయనను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లక్ష్మీనారాయణ, కృష్ణ, కేఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


'గుండ్ల' మద్దతు కోసం హేమాహేమీల ప్రయత్నాలు

- యువతలో మంచి పట్టున్న నేతగా గుండ్ల మహేందర్‌రెడ్డి..
- ఎలాగైనా ఆయన మద్దతు పొందాలని నాయకుల ప్రయత్నం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని రాజకీయాల్లో మంచి పట్టున్న నేతగా గుండ్ల మహేందర్ రెడ్డి పేరుగాంచారు. ఈ మధ్య జరిగిన తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి.. బీఎస్పీలో చేరిన ఆయనకు బొల్లారం వ్యాప్తంగా యువత మెచ్చిన నేతగా ప్రఖ్యాతి ఉన్నది. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నేత ప్రత్యేక ముద్ర వేయనున్నారు. దాం తో గుండ్ల అడుగులు ఎటువైపు పడనున్నాయి?.. ఏ పార్టీ నాయకుడికి ఆయన మద్దతు ఇవ్వనున్నారు అనేది స్థానికంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత శాసనసభ ఎన్నికలలో బీఎస్పీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో ధీటుగా ఓట్లు సాధించారు. మాస్ లీడర్‌గా ఎప్పుడు ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ముందుకు వెళ్ళుతున్నారు. గత కరోనా సమయంలో తన వార్డులోని ప్రజలకు నిత్యావసర వస్తువుల దగ్గరుండి అందజేసి, మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులకు సైతం అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. తన ఆరో వార్డులో పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను దగ్గర ఉండి అన్ని సౌకర్యాలు కల్పించారు. ఏది ఏమైనా పార్లమెంటు ఎన్నికల్లో ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపినా.. ఇతర పార్టీకు ఎంతోకొంత ప్రభావం చూపే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



18ఏండ్లు పైబడిన యువత ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

18 ఏండ్లు పైబడిన యువత ఓటర్‌గా నమోదు చేసుకోవాలని మండల ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో ఓటుపై అవగాహనా కల్పిస్తూ బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఓటు మాత్రమే అన్నారు. అవినీతి పాలకులను ప్రశ్నించే ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. 18 ఏండ్ల పైబడిన వారు ఓటు అనే ఆయుధాన్ని నమోదు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మోడీని గెలిపించుకుందాం

నవతెలంగాణ-జోగిపేట

ప్రధాని మోడీ గెలుపు కోసం జహీరాబాద్‌లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ని గెలిపించుకుంటాం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్ అన్నారు. జోగిపేటలోని 195 బూత్‌లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీతోనే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జే. ప్రభాస్ కుమార్, గాజుల నవీన్, బూత్ అధ్యక్షులు కడాల రాములు, నాయకులు అంజనేయులు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజిపల్లిలో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని గడ్డపోతారం, ఖాజిపల్లి ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్‌రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ నర్సింగ్‌రావు జిల్లా ఉపా ధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు సతీష్, రాజుగౌడ్, ప్రధా న కార్యదర్శులు రాజు,వెంకటేష్ శంకర్,సీతారాజు యాదవ్, మహేష్,వెంకటేష్, నవీన్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
గురువారం | 04 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఆర్టీసీ కార్మికులకు మజ్జిగ పంపిణీ

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేసవి కాలం దృష్ట్యా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో బాధ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆర్టీసీ కార్మికులకు మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యరీత్యా మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ హెడ్ శ్యాంసుందర్ గౌడ్, సిస్టం ఆపరేటర్ వెంకటేష్ గౌడ్, సిబ్బంది గఫార్, అశ్వక్, నరసప్ప, శివకుమార్ గౌడ్, కండక్టర్ నాగమణి, బాలమణి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ ఏర్పాటు

ట్రాన్స్ కో ఎస్ఈ జానకిరాములు

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ ఏర్పాటు చేసినట్లు మెదక్ ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) జానకిరాములు తెలిపారు. మెదక్ పట్టణంలోని విద్యుత్తు సిబ్బంది 24 గంటల పాటు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటారన్నారు. విద్యుత్ సమస్యలపై మెదక్ పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నంబర్లకు 08452-222382, మొబైల్ నంబర్ 7382616080కు సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా మెదక్ జిల్లాలో ప్రసుతం డిమాండ్ 593 మెగా వాట్లు, విద్యుత్ వినియోగం 9.7 మిలియన్ యూనిట్లు సరఫరా ఉన్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బుధవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు నర్సాపూర్ నియోజకవర్గంలో నుంచి అత్యధిక మెజార్టీ అందించాలని ఆవుల రాజిరెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీల మధు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు

నవతెలంగాణ-కౌడిపల్లి



తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు వచ్చిందని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం భక్తుల మధ్య లెక్కించారు. మూడు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కించగా వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయడంతో పాటు దేవాదాయశాఖ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆలయ ఈవో శివ రుద్రప్ప, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది రాజు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు భక్తులు పాల్గొన్నారు.

గంజాయి కల్తీకల్లును నిర్మూలిద్దాం

నవతెలంగాణ-నిజాంపేట



గంజాయి కల్తీకల్లును నిర్మూలించాలని నిజాంపేట పోలీసులు తెలిపారు నిజాంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంకు బుధవారం వాల్‌పోస్టర్ అతికించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ గంజాయి లభించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యువకులు గంజాయికి అలవాటు పడకూడదన్నారు. కల్తీ కల్లు అల్ప్రజోలం, డైజోఫామ్, తాగకూడదని, వీటిని త్రాగడం వలన ప్రాణం పోతుందన్నారు. మన సమాజాన్ని కాపాడుకోవాలన్నారు. డ్రగ్స్ కల్తీకల్లు డైజో ఫామ్, క్లోరోఫామ్, సంబంధించిన సమాచారాన్ని 8712671111 నంబర్‌కు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ శ్వేత, కానిస్టేబుల్ నాగరాజు, రజాక్, పాల్గొన్నారు.

పంచాయతీలలో తాగునీటి ఎద్దడి కట్టడి చేయాలి

డిఎల్పిఓ యాదయ్య

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడిని కట్టడి చేయాలని బుధవారం డిఎల్పిఓ యాదయ్య అన్నారు. గ్రామ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఎండలు మండుతుండడంతో గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, ఎంపీఓ శరత్ రెడ్డి, ఏపీవో శ్యామ్ దుద్యాల, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా బుచ్చేష్ యాదవ్

నవ తెలంగాణ-నర్సాపూర్



బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా నర్సాపూర్ పట్టణానికి చెందిన కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నూతన జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ని మెదక్ జిల్లాలో గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌కు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వెల్దుర్తి



పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో శెట్టిపల్లి కలాం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బుధవారం ఎస్సై నవత గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బతుకుదెరువు కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరి జిల్లా వడ్ల మోర్ గ్రామానికి చెందిన కాళిదాస్ భాగ్యలక్ష్మి వెంకటరమణలు శెట్టిపల్లి గ్రామంలో ఓ యజమాని వద్ద గత మూడు నెలలుగా రూ 15 వేలకు ఒప్పందం చేసుకొని పనులు చేసుకుంటున్నారు. వెంకటరమణ రోజు మద్యం సేవించడంతో భార్య భాగ్యలక్ష్మి మద్యం సేవించడం మానివేయాలని భర్తకు పలుమార్లు సూచించడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగేది. దీంతో వెంకటరమణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలం వద్ద వెతకగా అక్కడ పురుగుల మందు సేవించి పడి ఉండడాన్ని గమనించారు. వెంకటరమణ నోట్లో నుంచి నురుగులు రావడంతో భార్య కేకలు వేయడంతో చుట్టూ వారి సహకారంతో మెదక్ లోని ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు. అప్పటికే వెంకటరమణ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవత గౌడ్ తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-సంగారెడ్డి : సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలో ఎన్నికల అధికారి ఎస్ శివకుమార్, సీనియర్ న్యాయవాది కే.రామ్ రెడ్డిలు బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంలో అధ్యక్షులుగా ఏ.విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సూర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంబరీష్, సహాయ కార్యదర్శిగా రమేష్ రాజ్, క్రీడల కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా మాధవి, గ్రంథాలయ కార్యదర్శిగా ఆంజనేయులు, మహిళా ప్రతినిధిగా లలిత, కార్యవర్గ సభ్యులుగా వీర మహేందర్, ఖాజా నిజాముద్దీన్, రమాదేవి, పెంటయ్య, వినోద్ కుమార్, విజయ్ కుమార్, గ్యనోబాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, న్యాయవాదులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. 8 సార్లు అధ్యక్షునిగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

నందిగామలో ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగ చెరువుపూడిక తీయుట పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు రోజుకు 125 మంది కూలీలు వస్తున్నారని పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా కూలీలకు పని ప్రదేశం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత, అశా వర్కర్ గౌరి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరువులకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్‌ను ఈఎంఎస్ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్లైన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో నాలుగు జిల్లాల రూట్ చార్ట్‌లను రూపొందించి సంబంధిత జిల్లాలకు పంపించడం జరిగిందని, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏకరూప ధరల పట్టికను ధృవీకరించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు 584 పోలింగ్ కేంద్రాలకు సంబందించిన మొత్తం బ్యాలెట్ యూనిట్లు 729 కంట్రోల్ యూనిట్స్ 729 (125 శాతం), వివి ప్యాడ్స్ 816 (140 శాతం)ల మొదటి విడత ర్యాండమైజేషన్‌లో ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో మౌలిక వసతులను కల్పించాలి

- విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి
- టీఎస్ఐఐసి ఎండిని కోరిన ఐలా పారిశ్రామిక వేత్తలు
- సాయిక్రిష్ణ ప్లాస్టిక్ నూతన పరిశ్రమను పరిశీలించిన ఎండి



నవతెలంగాణ-మనోహరాబాద్

నూతనంగా ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రాంతంలో మౌలిక వసతులను కల్పించడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐలా పారిశ్రామిక వేత్తలు టీఎస్ఐఐసి ఎండి విష్ణువర్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వం టీఎస్ఐఐసి ద్వార పరిశ్రమలను ఏర్పాటు చేశారు. బుదవారం సాయిక్రిష్ణ ప్లాస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను టీఎస్ఐఐసి ఎండి పరిశీలించారు. అలాగే పరిశ్రమలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలలో నెలకొన్న విద్యుత్, డ్రైనేజి లాంటి వసతులు లేక ఇబ్బందులు పడుతుండడంతో ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి దృష్టికి పారిశ్రామిక వేత్తలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పరిశ్రమలలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో టీఎస్ఐఐసి ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి దానికి సానుకూలంగా స్పందించారని ప్రతి ఒక్కరికి ఫెనాలిటీ లేకుండా ఇవ్వడం కుదరదని, చూద్దామని అన్నట్టు తెలిపారు. ఆరు నెలల్లో పరిశ్రమలల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. అలాగే డ్రైనేజి వ్యవస్థతతో పాటు మరికొన్ని సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్ మాదవి, ఛీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, టీఎస్ఐఐసి అధికారులు తుల్జానాయక్, వీరప్రసాద్, మేనేజర్ దుర్గాప్రసాద్, ఐలా పారిశ్రామిక వేత్తల యూనియన్ ప్రదాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరి సాంబశివరావ్, వైస్ ప్రసిడెంట్ శ్రీకాంత్, ట్రెజరర్ అశోక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నవనీత్‌కుమార్ జైన్‌లతో పాటు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



ఓటు ప్రాధాన్యతను తెలియజేయాలి

గతంలో తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాన్ని గుర్తించాలి
జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ పోలింగ్ శాతాన్ని పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో స్వీప్ మెదక్ జిల్లా కోర్ కమిటీ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మెదక్, నర్సాపూర్ లోక్ సభ నియోజకవర్గ పరిధికి సంబందించి స్వీప్ -2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని తెలియజేయాలని తెలిపారు. ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా స్వేచ్చగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ మెదక్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పంచమ వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణ మహోత్సవం బుధవారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాస రాజేశం, అక్కల పోచయ్యలు మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కళ్యాణమును అంగరంగ వైభవంగా జరిపించడం సంతోషంగా ఉందన్నారు . ఈ కళ్యాణం మహోత్సవానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. 1వ తేదిన ప్రారంభమైన ఈ మహోత్సవాలు 5వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులందరు భక్తి శ్రద్ధలతో పండగను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం రాత్రికి పెద్దమ్మ పెద్దిరాజుల ఒగ్గు కథ చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు , ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు దయాకర్ . తాజా మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, అక్కల రాజు, అక్కల సత్యం, ఉక్కుడు నర్సింలు , అక్కల దుబ్బరాజు, కాస నర్సింలు, తులిసమ్మ నర్సింలు, గండ్లా బాలయ్య, శెన్నైన వెంకటి, ఆంజనేయులు, పెంటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి

నవతెలంగాణ- కౌడిపల్లి



రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి పేర్కొన్నారు. బుధవారం ఐకెపి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని పీర్య తాండ, పీర్ల తండా, కుకుట్లపల్లి, సలభత్పూర్, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు దళారులను ఆశ్రమించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలన్నారు. జిల్లాలో ఐకెపి ద్వారా 96 సెంటర్లను ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా మహిళలు సెంటర్లను నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ప్రభుత్వం క్వింటాలకు ఏ గ్రేడ్ 2203, సాధారణ ధర 2183 నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్, మండల వ్యవసాయ అధికారునీ స్వప్న మండల విస్తీర్ణ అధికారి రాజశేఖర్ గౌడ్, ఏపిఎం సంగమేశ్వర్, సీసీ నాగరాజు, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు లలిత, జంగా సువర్ణ, సిఏ సామేలు పాల్గొన్నారు.

ఎమ్ఎస్ఎన్ కంపెనీ ప్రమాదంలో 'పేట' వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-రామాయంపేట : ఎమ్ఎస్ఎన్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో రామాయంపేట మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన బానప్పగారి సంజీవరెడ్డి నిజామాబాద్ జిల్లా బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీలో సాధారణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. బుధవారం కంపెనీలో జరిగిన ఓ ప్రమాదంలో వేడినీరు కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో సంజీవరెడ్డి చేతికి, తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ సంజీవరెడ్డితోపాటు ఇతర కార్మికులను హైదరాబాదులోని ఈఎస్ఐ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ఎంఎస్ఎన్‌లో తరుచుగా జరుగుతున్న ప్రమాదాలతో ఆందోళన

ఎమ్మెస్ఎన్ ఫార్మ కంపెనీలో తరచుగా ప్రమాదాలు జరిగి కార్మికులు గాయాలు అవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది. గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగినా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ఈ కంపెనీలో ఎక్కువగా పనిచేస్తుండడంతో, ప్రమాదం విషయం ఎవరికి తెలియకుండా కప్పిపుచ్చుతున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు విచారణ జరిపి ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

తహశీల్దార్ కమలాద్రి

నవ తెలంగాణ-నర్సాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని తహశీల్దార్ కమలాద్రి బుధవారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రతి మండలంలో తహశీల్దార్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో అన్ని వివరాలతో ఫారం 12 ను ఏప్రిల్ 5వ తేదీలోగా సమర్పించాలన్నారు. ఎన్నికల విధుల కోసం నియమించబడిన ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో విధిగా పాల్గొనాలని ఎవరైనా అధికారులు తమకు కేటాయించిన విధులలో పాల్గొనకపోతే వారిపై ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 134 ప్రకారం ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..

కొత్త పాస్‌బుక్స్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో కొత్తపాస్ పుస్తకాలు రాని రైతులు.. తాము కొత్త పాస్‌బుక్కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పి ంచాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయ అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ మాట్లాడ ుతూ.. మాచిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 81లో మిగతా రైతులతోపాటు ఆన్‌లైన్‌లో పాసుబుక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సైతం అధికారులు ఇష్టాం ాజ్యాంగ తొలగించడం మూలంగా రైతులకు తీవ్రమైన అన్యా యం జరుగుతున్నదన్నారు. ఒకే సర్వే నంబర్ లోని రైతుల ందరూ దరఖాస్తు చేసుకుంటే కొందరివి రద్దు కాకుండా మరికొందరివి రద్దు కావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిం చారు. మాచిరెడ్డిపల్లి గ్రామంలోని రైతులకు రైతుబంధు, రైతుబీమా, బ్యాంకు రుణాలు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిం చకపోవడం సరికాదన్నారు. వెంటనే ఆన్లైన్ దరఖాస్తులను చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, ధరణిలో ఆప్షన్ తీసివేయడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమ ంలో రవి, రాములు, మొగులయ్య బలరాజ్ పాల్గొన్నారు.

ట్రస్ట్ భూముల్లోకి ప్రవేశించిన వారిపై కేసు



నవతెలంగాణ-జహీరాబాద్

ట్రస్ట్ భూమిల్లోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జహీరాబాద్ మండలం గోవింద్‌పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112లో 219 ఏకరాల భూమిని 2019లో ట్రస్ట్ పేరున కొనుగోలు చేశారు. ఈ భూమి పొజిషన్ కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్ సాయంతో చుట్టుపక్కల భూములు కలవారికి ముందస్తుగా నోటీసులు ఇచ్చి సర్వే నిర్వహించి హద్దులు పంచనామా చేసి కొలతలతో గల చిత్ర పటాన్ని ఇచ్చారు. దాని ప్రకారం పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు వారీ హద్దుల మేరకు కడిలు పాతి ఫెన్సింగ్ వేశారు. అయితే ఆ భూమిలోకి కమల్ కిషోర్, అనుచరులు రవి పల్లోడే, ప్రేమ్‌సింగ్, ఫుల్‌సింగ్, రతన్ సరడలు కలిసి నెంబర్ ప్లేట్‌లేని జేసీబీ సాయంతో అక్రమంగా ప్రవేశించి 16 ఎకరాల భూమి తమకు వస్తుందని గత ఆదివారం ఉద యం 11:00కు కడీలను, ఫెన్సింగ్‌లను ధ్వంసం చేసినట్టు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. తాము పాతిన ఫెన్సింగ్‌ను, 240 కడిలను ధ్వంసం చేశారన్నారు. వాటి విలువ సుమా రుగా రూ.5 లక్షల వరకు ఉంటుందన్నారు. ఆ సమయంలో తమ ట్రస్ట్ సభ్యులైన గంగారాం, శివారెడ్డి అడ్డుకోవడానికి ప్రయత్నించంగా.. దుర్భాషలాడుతూ చంపేస్తామని బెదిరించారన్నారు. దాంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ అమ్మితే తీసుకోవద్దు

- పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేసిన ఎస్సై మహేష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గుర్తు తెలియని వ్యక్తులు సెల్ ఫోన్ అమ్మితే తీసుకోవద్దని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. ఇటీవల పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకొని బాధితుడు దొంతర వేణి రాజ్ కుమార్‌కు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్ఐ అందజేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫోన్ దొరికిన వ్యక్తి సెల్‌లో సిమ్ కార్డు వేసుకోవడంతో అతని వివరాలతో కూడిన సమాచారం వస్తుందన్నారు. ఫోన్ తీసుకెళ్లిన వ్యక్తి నుంచి ఫోను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేస్తామన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జంపల్లి శ్రీనివాస్ యాదవ్ తన అనుచరులతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల నర్సింలు, ఉప్పరి నర్సింలు, ర్యాకం యాదగిరి, జైపాల్ రెడ్డి, రమేశ్ యాదవ్, కృష్ణ యాదవ్, సత్తయ్య, అరుణ్, స్వామి, బోయిని శ్రీనివాస్, ప్రశాంత్, నవీన్, దాసరి రాములు, తదితరులున్నారు.

ఇంటి స్థలంపై విచారణ చేపట్టిన డీఎల్పీవో



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తికి గ్రామానికి చెందిన లింగని రవీందర్, మాజీ సర్పంచ్ బీచోటి జమున బాయి-అర్జున్ సింగ్ , శంకర్ సింగ్ ల మధ్య దశాబ్దాల నుంచి ఇంటి స్థలం విషయంలో భూ వివాదం ఉంది. ఇందులో రవీందర్ ఇల్లును నిర్మించుకొని ఉన్నారు. ఈ భూమి తమకే చెందుతుందంటూ అర్జున్ సింగ్ కుమారులు, మరి కొంతమందితో కలిసి ఇటీవల ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో రవీందర్‌ను కులం పేరుతో దూషిస్తూ రవి అతని కుటుంబ సభ్యులపై దాడి చేశారని మర్కుక్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ విషయమై డీఎల్పీవో డి.లత బుధవారం విచారణ చేపట్టారు. ఇరువురిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజలింగం, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, మాజీ సర్పంచ్ ఆశోక్, గ్రామస్థులు తదితరులున్నారు.

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పండుగకు, మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం గౌడ్ హాజరయ్యారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ ఉప్పలయ్య బురుగు శంకర్ గౌడ్, ఎల్ ఎస్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఇందిరమ్మ కాలనీ వారి ఆధ్వర్యంలో కుంచం భూమలింగం-భాగ్యలక్ష్మిల పెండ్లి రోజు సందర్భంగా లార్డ్ ఆశ్రమంలో అన్న దానం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు బెజగం కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పలినిధులు బేజుగం లక్ష్మీనారాయణ, చీకటి మల్ల మనోజ్, రాజు, సెక్రటరీ కొత్తూరీ బాలరాజు, కోశాధికారి కూరశివకుమార్, పి ఆర్ఓ కాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-మద్దూరు

దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ బుధవారం విలేకరులకు తెలిపారు. దూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామ శివారులో 13 ఆగస్టు 2023 రాత్రి. ఐడియా కంపెనీ టవర్ రూమ్ తాళం పగలగొట్టి. టి,ఆర్,ఎక్స్, కార్డును గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లుగా టవర్ విజిలెన్స్ టీమ్ మెంబర్ సింగారపు హరికృష్ణ ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపామన్నారు. ఈ నెల 2న లింగాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుక బాబు. అనే వ్యక్తిని పట్టుకొని విచారించగా అతను ఐడియా టవర్ రూమ్ తాళం పగలగొట్టినట్లు నేరాన్ని ఒప్పుకోవడంతో అతన్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ తెలిపారు.

ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష



నవతెలంగాణ-మద్దూరు

ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పంచాయతీ కార్యదర్శులకు, వాటర్ మెన్స్, ఉపాధి హామీ సిబ్బంది, ఆశ కార్యకర్తలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసినట్లు సమీక్ష సమావేశంలో ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున క్లోరోస్కోప్ టెస్టులు ఎలా చేయాలో ఆర్డబ్ల్యూఎస్ అధికారి వారికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వారికి అవగాహన కల్పించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు బయట తిరగవద్దని అవసరం అనుకుంటే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాడాలన్నారు. ఎండలో వెళ్లేటప్పుడు గొడుగు, క్యాప్, పలుచటి వస్త్రాలు, అందుబాటులో ఉంచుకోవాలని ఆయన కోరారు, అలాగే మసాలా వస్తువులు ఎక్కువగా తినవద్దని ఆయన తెలిపారు. గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు. పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీదేవి, ఈసీ పరశురాం, డాక్టర్‌లు స్టువర్డ్సన్, రజిత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లోనే సదరం క్యాంపు ఏర్పాటు చేయాలి

- మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వికలాంగులను గుర్తుంచి పెన్షన్లు మంజూరి చేయడం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే సదరం క్యాంపు ను హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటకు వివిధ రకాల వికలాంగులు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చెవిటివారు, చేయి, కాళ్ళు విరిగినవారు, పక్షవాతం, తలకు దెబ్బ తగిలి అవయవాలు పనిచేయని వారు దూర ప్రాంత వెళ్లాలంటే తిప్పలు తప్పడం లేదన్నారు. మందు గోలీలకు డబ్బులు లేక అనేక అవస్థలు పడుతూ జీవనం కొనసాగిస్తున్న వికలాంగులకు హుస్నాబాద్‌లో సదరం క్యాంప్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి హుస్నాబాద్‌లో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన షేక్ రవీందర్ అనారోగ్యంతో చనిపోయినట్లు గజ్వేల్ మండలం ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుక శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. షేక్ రవీందర్‌కు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని తెలిపారు. చాలా నిరుపేద కుటుంబం. ఆర్థిక పరమైన ఇబ్బందులతో వైద్యం అందక మృతి చెందినట్లు చెప్పారు. కుటుంబానికి రూ 11 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుల ఆనంద్, పిట్ల ఆంజనేయులు, పెద్దూరి శ్రీనివాస్ , చిల్లగోపాల్, తూంశేఖర్ (మాజీసర్పంచ్), గుంటుకు పెద్దరాజు, తూం స్వామి, బొనగిరి రవిందర్, సింగీతం సంతోష్, మొగుడంపల్లి సంతోష్‌లు ఉన్నారు.

పేదింటి వధువుకు పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కేవిఆర్ ఆఫీస్‌లో కేవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటకు చెందిన పేదింటి అమ్మాయి లాస్య (భరణి) వివాహానికి పుస్తెమట్టెలు బుధవారం అందజేశారు. కుల, మతాలకతీతంగా పేదింటి ఆడబిడ్డల వివాహం కోసం కే.వి.ఆర్‌పౌండేషన్ ఎల్లప్పుడు చేదోడుగా ఉంటుందని సంస్థ ఫౌండర్ కల్వకుంట్ల వంశీధర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు, అమ్మాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన పంచతంత్ర పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-చేర్యాల: రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన ఓలంపియాడ్ పరీక్షలలో చేర్యాలలోని పంచతంత్ర పాఠశాల విద్యార్థులు పాల్గొని మూడు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ డి.బాలకిషన్ తెలిపారు. ర్యాంకులు సాధించిన 4వ తరగతి ఏ.కార్తికేయ, 5వ తరగతి జి.జశ్వంత్, ఏ. వర్షత్ అనే విద్యార్థులకు మంగళవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో ప్రొఫెసర్ కోదండరాం, మాస్టర్ మైండ్ చైర్మన్ సంగాని రాజులు బహుమతులను ప్రధానం చేసినట్లు బాల కిషన్ తెలిపారు. ఈ సంద్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. రానున్న రోజుల్లో ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడమే పంచతంత్ర పాఠశాల యాజమాన్య లక్ష్యమన్నారు.

సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు షాక్

- సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సిద్దిపేట బీఆర్ఎస్ కౌన్సిలర్లు





నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటకు చెందిన 7వ వార్డ్ కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్, 37 వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్‌లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి కొండా సురేఖ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో మొదటిసారిగా సిద్దిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తమతో ఆప్యాయంగా మాట్లాడుతూ, ఎప్పుడైనా, ఏ అవసరమైనా తనను నేరుగా కలవవచ్చని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు కౌన్సిలర్లు ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, సాకి బాల లక్ష్మి ఆనంద్, రియాజుద్దీన్‌లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి తమ పట్ల కొందరు రెండవ స్థాయి లీడర్లు, ముఖ్యంగా మున్సిపల్ మాజీ చైర్మన్ చూపిన వివక్ష కారణంగా, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి వైఖరి కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనేక విషయాల్లో తమ ఆత్మగౌరవం దెబ్బ తినేలా ప్రవర్తన ఉండడంతో, ఎన్నో అవమానాలు ప్రజల కొరకు ఓర్చుకున్నట్లు తెలిపారు. గత 8 సంవత్సరాల నుంచి 37వ వార్డ్‌లో నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు విషయంలో, డబల్ బెడరూమ్ విషయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజానర్సు చాలా వివక్ష చూపడం జరిగిందన్నారు. గత 3 సంవత్సరాల నుంచి 7వ వార్డులో డబల్ బెడ్ రూమ్, దళిత బంధు, రేషన్ షాప్ అడిగినా ఇవ్వకపోవడం, అంగన్వాడీ కేంద్రం ఇవ్వకపోవడం, ఇంకా 1.5 మీటర్స్ రోడ్డు వేయకపోవడం, అన్నింటికంటే ఎక్కువగా కనీస గౌరవం కూడా ఇవ్వకుండా తమ ఆత్మ గౌరవం దెబ్బ తినేలా అనేక సందర్భాలలో అవమానించడం జరిగిందని తెలిపారు. 20వ వార్డులో మైనారిటీ బంధు ఇవ్వకపోవడం, రోడ్లు వేయడంలో వివక్ష చూపడం, మైనారిటీ మహిళలకు కుట్టుమిషిన్‌ల పంపిణీ విషయంలో, ఇలా ప్రతి విషయం లో వివక్ష చూపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం 6 గ్యారంటీలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై, ప్రజా సంక్షేమ పథకాలు తమ వార్డ్ ప్రజలకు అందించడానికి, వార్డ్‌లో మిగిలిన అభివృద్ధి పనులు జరిపించడానికి, ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

మేం పెద్ద పత్రికలోళ్లం..!

- పెద్ద మొత్తంలో మాకు వాటా ఇవ్వాలంటూ చర్చల్లో డిమాండ్?
- మండలంలో పెద్ద పత్రికల జర్నలిస్టుల తీరు
- వార్త సేకరణలో అంతంతే..వసూళ్ల పర్వంలో అమాంతం

మీడియా యాజమాన్యాల నిర్లక్ష్యమే ప్రధాన కారణమంటూ విమర్శలు మీడియా రంగం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అంటారు. ఏ మీడియా రంగమైన ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేయడమే ప్రధాన ధ్యేయం. కొందరు జర్నలిస్టులు తమ మీడియా సంస్థల పేరునా స్వార్థ పూరిత ప్రయోజనాల కోసమే వ్యవహరించడంతో ప్రధాన మీడియా సంస్థల విలువలు నేడు మండలంలో భ్రష్టు పడుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి కాస్తోకూస్తో పని చేస్తారని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు జర్నలిస్టులకు గౌరవస్థానమిస్తే.. ఇస్తున్న కాస్త గౌరవాన్ని మంటకలిపేలా జర్నలిస్టుల తీరుందంటూ పలువురు బాహటంగానే చెబుతున్నారు. మావి ప్రధాన పత్రికలంటూ ఇతర మీడియా జర్నలిస్టులను చులకనగా చూడడం వారి అహంకార దోరణికి దర్పణం పడుతోంది. ప్రధాన పత్రికల పేరుతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న జర్నలిస్టులపై ఆయా పత్రికల యాజమాన్యం ఉపేక్షించకుండా గోప్యంగా విచారణ చేపట్టి త్వరితగతిన తగు చర్యలు తీసుకొని పాఠకుల్లో ఉన్న ఆయా పత్రికల ప్రాముఖ్యత కాపాడుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఆయా పత్రికల యాజమాన్యం ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పాఠకుల్లో ఉన్న కాస్తోకూస్తో అదరణ కోల్పోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో మీడియా రంగానిది ప్రత్యేక స్థానం. సుమారు 26 మంది జర్నలిస్టులుగా పని చేస్తున్నారు. ఒక్కొక్క మీడియా రంగం, ఒక్కొక్క జర్నలిస్టుది ప్రత్యేక వ్యూహం. ఏ మీడియా రంగమైన ప్రజా సమస్యలతో పాటు వైఫల్యాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపడమే విధానం. ఈ విధానాన్ని పక్కన బెట్టి,ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ తమ ఆర్థిక ప్రయోజనాలే పరమావధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. పత్రికల్లో పెద్ద, చిన్న తారతమ్యాన్ని సృష్టించి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్ల పర్వానికి తెరలేపారు కొందరు జర్నలిస్టులు. అందినకాడికి దండుకోవడంతో పాటు అధికారుల కనుసన్నుల్లో అక్రమ కార్యకరపాలకు పాల్పడుతుండడం విశేషం.

అందరితో కాదు మాకు ప్రత్యేక వాటా

మండలంలోని ఓ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరీ చేసింది. మా గ్రామ శివారుల్లో ప్రభుత్వం మంజూరు చేసిన పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని పెద్ద ఎత్తున అయా గ్రామాల ప్రజలు అందోళన చేపడుతున్నారు. పరిశ్రమ నిర్మాణ పనులకు మీడియా సహకరించాలనే సదుద్దేశంతో ఇద్దరు వ్యక్తులు మంగళవారం చర్చలు జరిపారు. మేం పెద్ద పత్రికలోళ్లమని..అందరితో సమానత్వమంటే కుదరదు. మాకు పెద్ద మొత్తంలో ప్రత్యేక వాటా ముట్ట జెప్పాల్సిందేనని ఖరాఖండిగా మధ్యవర్తులకు సూచించడంతో వారు వెనుదిరిగి వెళ్లడం పెద్ద పత్రికల పేరునా వసూళ్లకు పాల్పడుతున్న తీరు బహిర్గతమవుతోంది.

వార్తల్లో అంతంతే..వసూళ్లలో అమాంతం

పెద్ద పత్రికల పేరుతో కొందరు జర్నలిస్టులు గత ప్రభుత్వ పరిపాలనలో పెత్తనం చెలాయించి వ్యూహాలు పన్ని తమ కనుగుణంగా అధికారులకు అక్రమార్జనలో చేయూతనందించారనే అనుమానాలను ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారిన మళ్లీ పెద్ద పత్రికల వాళ్లమంటూ అందిన కాడికి దోచుకుతిని అక్రమ కార్యకలపాలను యథావిధిగా కొనసాగిస్తూ ఇతర జర్నలిస్టులను చులకనగా చూడడం పలువురు జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైన పెద్ద పత్రికల యాజమాన్యం పెడచెవిన పెట్టకుండా సత్వర చర్యలు చేపట్టకపోతే మండలంలో అ పత్రికల ఉనికితో పాటు యాజమాన్యాలకు చెడ్డపేరు వచ్చే ప్రమాదముంది.

యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమా..?

మండలంలోని ఆయా పత్రికల జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరుపై పత్రికల సంస్థల యాజమాన్యం నిర్లక్ష్య దోరణి ప్రదర్శించడం వల్లే పెద్ద పత్రికలోళ్లమనే తారతమ్య దోరణి రాజ్యమేలుతుందని జర్నలిస్టులు వాపోతున్నారు. ఆయా పత్రికల యాజమాన్యాలు మండలంలోని జర్నలిస్టుల పని తీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపి అక్రమ వసూళ్ల పర్వంతో పాటు తెరలేపిన పెద్ద పత్రికల తారతమ్యానికి చరమగీతం పాడాల్సిందేనని జర్నలిస్టులు సూచిస్తున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-గజ్వేల్

యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ గుప్త అన్నారు. బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఐఓసీ భవనం పక్కన ఖాళీ ప్రదేశంలో గత వారం రోజుల క్రితం స్వర్గీయ ఆర్టిస్ట్ కొత్త బాబురావు జ్ఞాపకార్థం ప్రారంభమైన గజ్వేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నీ విజయ వంతంగా కొనసాగుతుంది. ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. స్వర్గీయ కొత్త బాబురావు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత క్రీడల్లో రాణించాలని అనునిత్యం పాటుపడుతున్న గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్‌ను అభినందించారు. అనంతరం గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని క్రీడాకారులకు అండగా నిలుస్తూ ప్రతి రోజూ క్రీడాకారులకు చల్లని మంచి నీరు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్‌కు లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తానేదార్ పల్లి వర్సెస్ గజ్వేల్ హరి లేవెన్ టీమ్ ఆడగా తానేదార్ పల్లి జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బొజ్జ రవి, క్రికెట్ క్రీడాకారులు కొల్ల శ్రీనివాస్, ఖాజా పాషా, షేర్ల భాస్కర్, వెంకటేష్, గౌస్, స్వామి, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్ ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన భారత ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. సమాజ స్థితిగతులను మార్చడానికి జాతీయ సేవా పథకం ఎంతగానో తోడ్పడుతుందని, అందరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని హితవు పలికారు. జాతీయ సేవా పథకం ద్వారా మన ప్రవర్తనలో మంచి మార్పులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చిన మాజీ స్టేట్ లైసన్ ఆఫీసర్ శంకరయ్య హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మనం అభివృద్ధి చెంది సమాజాన్ని అభివృద్ధి పథంలోకి మనమే తీసుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ ప్రొఫెసర్ సవీన్ సౌధ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు , ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు ఓం ప్రకాశ్, సుంచు రాజు, లావణ్య, తిరుపతి, గ్రామస్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వడ దెబ్బపైన అవగాహన సదస్సు ఎంపీపీ బాలేశం గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డాక్టర్ సత్యప్రకాష్, డాక్టర్ రాజశేఖర్ ఎంపీటీసీలు కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, కేశమైన మహేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ దెబ్బకు గురికాకుండ తీసుకోవలసిన జాగ్రత్తల గరించి వివరించారు. సరిపడ నీళ్ల త్రాగాలని, సూర్యారాశ్మి నేరుగా పడకుండ జాగ్రత్త వహించాలన్నారు. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య ఇంటిలోనే ఉండాలన్నారు. ఎండలో పనిచేయడం, ఆల్కహాల్, టి కాఫీ స్వీట్ చల్లని పనియాలు తీసుకోవడం చెప్పులు లేకుండా ఎండలో బయట నడవడం వంటివి చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రటరీలు హాస్పిటల్ సిబ్బంది జితేందర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో నర్సరీ, ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారం నాటికి మొక్కలు తయారు చేయాలని ఆయన కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం పూట వచ్చి పనులు ముగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా మొయినుద్దీన్. పంచాయతీ కార్యదర్శి రేణుక. తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘం డబ్బులు కాజేసిన మాజీ సిఏ

పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన అమ్మ మహిళా సంఘం సభ్యులకు. బ్యాంకు లోన్ ఇప్పించి డబ్బులు కాజేసిన మాజీ సిఏ జగన్‌పై. మద్దూరు పోలీసులకు అమ్మ మహిళా సంఘం సభ్యులు. బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 జులై 2021న కొండాపూర్ గ్రామానికి చెందిన మాజీ సీఏ భూక్య జగన్ అమ్మ మహిళా సంఘం సభ్యులమైన తమకు బ్యాంకులో నాలుగు లక్షల లోను ఇప్పిస్తానని. మీరు వెళ్తే బ్యాంకు వాళ్లు రెండు లక్షలు ఇస్తారని. నేను బ్యాంకుకు వచ్చి నాలుగు లక్షల రూపాయలు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పారన్నారు. తమకు బ్యాంకు నుంచి వచ్చిన రూ.4 లక్షల ను కాజేసి ఇప్పటివరకు ఇవ్వడంలేదని వారు తెలిపారు. ఎన్నిసార్లు డబ్బులు అడిగేందుకు అతని ఇంటికి వెళ్లగా తమను నానా బూతులు తిడుతూ. కొట్టేందుకు వస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సిఏ జగన్ పై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని. తమకు అతని దగ్గర నుంచి రావాల్సిన నాలుగు లక్షల రూపాయలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా మాజీ సిఏ జగన్‌పై మండల సమైక్య కార్యాలయంలో అమ్మ మహిళ సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సాడిమేల డేవిడ్ అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బి డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి డి ఎస్ ఎఫ్ నాయకులు గాలి రాజేష్, అభిషేక్ రాజు, శివరాత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



నవతెలంగాణ-నంగునూరు

రైతులు దళారుల బారిన పడకుండా తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం నంగునూరు మండలం పాలమాకుల, గట్ల మల్యాల, ఖాతా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.పీ.ఎం ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. వడ్లు కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందవచ్చన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203లు బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183లు ప్రభుత్వం ధర నిర్ణయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో గీత, ఏఈఓ అశోక్, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, పంచాయతీ కార్యదర్శి గుగులోతు లలిత, విఓఎలు వెంకట లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉమా, కిష్టారెడ్డి, విఓ లీడర్లు గంగవ్వ, లక్ష్మి, హమాలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేర్యాల ఇంచార్జ్ ఎంఈఓగా శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల ఇంచార్జ్ ఎంఈఓగా పి.శ్రీనివాస్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేద్రంలో బాధ్యతలు చేపట్టారు. చేర్యాల ఎంఈఓగా పనిచేసిన మొగుళ్ల నర్సింహారెడ్డి ఇటీవల పదవి విరమణ చేయడంతో కొండపాక మండల ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి చేర్యాల ఇంచార్జ్ ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కలిసికట్టుగా అందరూ పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఈవీఎం మిషన్ల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనో చౌదరి




నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల 2024 ఈవీఎం మిషన్ల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈవీఎం మిషన్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మనుచౌదరి నేతత్వంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, రెవెన్యూ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు ఈవిఎం మిషన్లల్లో బ్యాలెట్ యునిట్స్ 1439, కంట్రోల్ యునిట్స్ 1439, వీవీ ప్యాట్ 1611 మిషన్లను నియోజకవర్గ ఎఆర్‌ఓలకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఎఆర్‌ఓ రామ్మూర్తి, ఐఎస్‌సి పార్టీ ప్రతినిధి కె.లింగమూర్తి, బీజేపీ పార్టీ ప్రతినిధి కళ్యాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట



పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపా రు. బుధవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంపీ అభ్య ర్థిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెజనమైన రాములు, మిద్దె సంతోష్, మిరుదొడ్డి రాజా శేఖర్, తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్,గోసాన్ పల్లి,ఆరేపల్లి, చీకోడు,కమ్మర్ పల్లి, పరశురాం నగర్,పద్మశాలి గడ్డ,నర్లంగడ్డ బల్వంతపూర్ ,అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి, చిట్టాపూర్, ఎనగుర్తి, బొప్పాపూర్,చౌదర్ పల్లి గ్రామాల్లో , ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపీడీ నరేందర్ రెడ్డి తో కలిసి ఏపీఎం దాకయ్య ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, మండలంలోని 27 ఐకెపి కేంద్రా లకు గాను 16 ఐకెపి ప్యాడి కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు.ఈ ప్రారంభోత్సవాల్లో , ఎంపీటీసీ.లచ్చమ్మగారి రాం రెడ్డి, సీసీలు ఆనంద్,సిహెచ్.పరశురాం,డీ.నర్సింలు,టీ.పరుశురాం,బీ.విజయ,ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు,స్పెషల్ ఆఫీసర్లు వివోఏలు రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని అంతకపేట, గొల్లకుంట, కేష్ నాయక్ తండ, చౌటపల్లి, పెద్ద తండా, మంచినీళ్ల బండ, రామవరం, గోవర్ధనగిరి, ధర్మారం, నందారం గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఏపీఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలనే ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం తీసుకువచ్చేటప్పుడు తప్పనిసరిగా పాస్ బుక్ , ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్, వ్యవసాయ అధికారులు ఇచ్చిన పంట సాగు ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం గ్రేడ్ ఏ రకానికి రూ:2,203, బి రకానికి రూ:2,183 ధర ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు శివ చరణ్ సింగ్, తిరుపతి, రాజు, ఏఈఓలు సబిహా, సింధుజ, ఐశ్వర్య గ్రామ సంఘం వివోఏలు రాధిక, మంజుల, సుమలత, అంజలి, మంగాదేవి, స్వరూప, సంతోష ,అనూష కౌసల్య, రేణుక, రమా, సబిత, రాజు, శ్రీలత, గ్రామ సంఘం అధ్యక్షులు మమత, జ్యోతి, సునీత, రేణుక, స్వప్న గ్రామపంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని కోనాపూర్ మల్లేశం పల్లి హైమత్ నగర్ ముత్యంపేట గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సెర్ప్ మండల అధికారి ఆసక్రిషన్ ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండలంలోని అవసరం ఉన్నచోట్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవడం కోసం రైతులకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మొదటి రకానికి ధర 2203, రెండో రకానికి 2183 గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. కొంతమంది దళారులు పని కల్పించుకొని గ్రామాలలో అన్నదాతలను మోసం చేయడానికి ప్రయత్నాలు గతంలో జరిగాయని ఆయన అన్నారు. అమ్మిన ధాన్యకు గింజను రోజు వారిగా సంబంధిత రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు వైకుంఠం సునీత సిపిఏలు నవనిత కవిత అనిత తో పాటు పాల్గొన్నారు.

సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో ఎన్‌సిసి క్యాండేట్ ల ఎంపిక



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో ఎన్ సీసీ క్యాండేట్ల ఎంపిక నిర్వహించామని బెటాలియన్ అధికారులు పవన్ కుమార్,భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ లో 2024-25 విద్యా సంవత్సరానికి సికింద్రాబాద్ 2 (టీ) బెటాలియన్ క్యాండేట్ లను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు పవన్ కుమార్, భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏడవ,8వ తరగతి చెందిన బాల బాలికలను ఎంపిక చేశారు. 400 మీటర్ల రన్నింగ్, షటిల్ రన్, పుషప్స్, పుల్లప్స్, ఎత్తు ఎక్కువగా ఉన్న విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వారిలో బాలురు 33, బాలికలు 17 ఎన్సిసి క్యాండేట్ ల ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఎంపికైన విద్యార్థులకు జూన్ నెల నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ కాటారాయప్ప, విజయ పాల్ రెడ్డి,పాఠశాల ఎన్ సిసి అధికారి వెంకటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

పొన్నాల బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



మోడీని పీఎం చేయండి రఘునందన్ రావును గెలిపించండి అంటూ బుధవారం నారాయణ రావుపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొన్నాల బాబు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగల స్వామి, ఉప ద్యక్షులు పిట్ల భూమయ్య, కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య రమేష్ ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు విజయం ఖాయం

- సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం
- గజ్వేల్ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రాజు గౌడ్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రాజు గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో శ్రమిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి గా బీసీ నేత నీలం మధు ఎంపీగా విజయం సాధించడం ఖాయమన్నారు. మదు స్వభావి,ఆపదలో ఆదుకునే వ్యక్తి నీలం మధు అన్నారు. అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పెడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుకు పది వేల అర్థిక సహాయం



నవతెలంగాణ -నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలోని తాటికొండ ప్రసన్న - శ్రీనివాస్ చారి పుత్రిక సిరివెన్నెల పేదింటి ఆడపడుచు వివాహానికి కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదేశాలు మేరకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు .కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కల్వకుంట్ల వంశీధరావుకు తాటికొండ ప్రసన్న శ్రీనివాస్ చారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తులపై అప్రమత్తత అవసరం

- సైబర్ క్రైమ్ ఏసీపి శ్రీనివాస్
- 1930 కు ఫోన్ చేయాలి



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

అపరిచిత వ్యక్తులపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ సైబర్ సెల్ ఆదేశానుసారం సైబర్ జాగ్రూక్త దివస్‌లో భాగంగా బుధవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉందని అదే సమయంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని అన్నారు. జాబ్స్ ఆఫర్లు ఉన్నాయని, గిఫ్ట్ వస్తాయని ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని అన్నారు. తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్ మరియు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దని మన యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు .సైబర్ నేరస్తుల వలలో పడి చాలామంది ఉద్యోగస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు. డబ్బులు ఊరికే రావు అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. సిద్ధిపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురించి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

- స్టాక్ రిజిస్టర్ల తప్పనిసరి
- ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలి
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్




నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో బుధవారం ఫర్టిలైజర్ దుకాణాలను అకస్మాత్తుగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తనిఖీ చేశారు.. అంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతల శ్రేయస్సు కొరకై ప్రభుత్వం ఫర్టిలైజర్ దుకాణాలకు అనుమతులను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు దుకాణ యజమాదారులు ప్రభుత్వం ఆమోదించిన మందులను మాత్రమే విక్రయించాలన్నారు. జిల్లాలోని ప్రతి డీలర్ వ్యవసాయ నిబంధనల ప్రకారం తమతమ దుకాణాలను నడుపుకోవాలని ఆయన అన్నారు లేని పక్షాన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు గ్రామాలలో డీలర్ యజమాని దారులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టిక, బిల్ బుక్కులు తప్పని సరిగా మెయింటెన్ చేయాలని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. దౌల్తాబాద్ లోని స్థానిక దుకాణాలైనా విగ్నేశ్వర ఫర్టిలైజర్, శ్రీ సాయి ఫర్టిలైజర్ ,మన గ్రామర్ సెంటర్, దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఫర్టిలైజర్ యజమానుదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోటలకు నీటి యాజమాన్యం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు .నీటి ఎద్దడి కి గురికాకుండా నీటి ని అందించాలని తెలిపారు. రైతులు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాలలో పంటలకు అనారోగ్య సమస్యలు ఏర్పడ్డప్పుడు సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు సమాచారం అందించి వారి సూచన మేరకు మందులను పిచికారులు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొంతమంది యజమానుదారులు ప్రభుత్వం ఆమోదించని ఎరువులు విత్తనాలను అమ్మినట్లయితే స్థానిక మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారికి సమాచారాన్ని అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు యాసంగి వర్షియన్లు కోసిన తర్వాత తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలన్నారు అలా చేయకపోతే పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. తమ వ్యవసాయ పొలాల్లో సాగు చేసుకున్నట్లయితే పంట మార్పిడితోపాటు జీలుగు, జనము మూలంగా ఎరువుగా మారి పంట అధిక దిగుబడి రావడం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు పాల్గొన్నారు.

దుబ్బాకకు కంపెనీలు తెస్తా.. యువతకు ఉపాధిని కల్పిస్తా..

- మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

తనను ఎంపీగా గెలిపిస్తే దుబ్బాకకు కంపెనీలు తెచ్చి ఇక్కడి యువతకు ఉపాధిని కల్పిస్తానని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పరిపాటి వెంకట్రామరెడ్డి హామీ ఇచ్చారు. పివిఆర్ ట్రస్టు ద్వారా యువతకు,మహిళలకు పలు విభాగాల్లో ఉచిత శిక్షణ కల్పించి వారిని ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సాహకాలు అందిస్తానని స్పష్టం చేశారు.బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రైవేట్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను సిద్దిపేట కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో దేశంలోనే తనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని గుర్తుచేశారు.

మంత్రులు నా ఫోన్ ను ఎత్తట్లేదు : ఎమ్మెల్యే

దుబ్బాక అంటేనే రైతు కుటుంబాలు ,వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ,గత కొంతకాలంగా ఇక్కడి పొలాలకు సాగుకు నీరు అందక ఎండిపోతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రాంత రైతులకు మల్లన్న సాగర్ ద్వారా నీళ్లు అందించాలని పలుమార్లు రాష్ట్ర మంత్రులకు ఫోన్ చేస్తున్నానని అయినా మంత్రులు తన ఫోన్ ఎత్తడం లేదని విమర్శించారు.40 రోజులు కష్టపడాలని మెదక్ ఎంపీగా తనకు అందించినట్లుగానే మూడున్నర లక్షల మెజార్టీని ప్రస్తుత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డికి అందించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి ఎల్లారెడ్డి,శ్రీరామ్ రవీందర్, కొత్త కిషన్ రెడ్డి,జీడిపల్లి రామ్ రెడ్డి పలువురు పాల్గొన్నారు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రాయపోల్



దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మోహన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజులలో 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజల మెప్పు పొందిందని అతి తక్కువ కాలంలోనే జనారంజక పథకాలు అమలు చేస్తున్న తీరుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు సోనియాగాంధీ రుణం తీర్చుకోవడం కోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, డిసిసి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, చాగండ్ల నరేంద్రనాథ్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికష్ణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, పటాన్ చెరు కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు దూళ్మిట్ట ఎంఈఓ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు,దూళ్మిట్ట,మండలాల ఎంఈఓ గా తగిరెడ్డి దేశి రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మద్దూరు ఎమ్మార్సీలో మాజీ ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి,నూతన ఎంఈఓ కు కార్యాలయం రికార్డులను అప్పగించడంతో ఎంఈఓ తగ్గిరెడ్డి దేశిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలంలోని తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జగపతి రెడ్డి కుమార్తె సుష్మ రెడ్డి - పురుషోత్తం రెడ్డి వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి హాజరై నూతన వధూవరులన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రామిరెడ్డి, మెదక్ జిల్లా నాయకులు కొండాపూర్ రాజిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, రాజిరెడ్డి, చిన్న స్వామి గౌడ్, నవీన్ గౌడ్, మురళి గౌడ్ పాల్గొన్నారు.

సిద్దన్నపేటలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు


నవతెలంగాణ -నంగునూరు



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుకలను నంగునూరు మండలం సిద్దన్నపేట స్టేజి వద్ద ఘనంగా నిర్వహించారు. మండల కురుమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ బెదురు తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెదురు తిరుపతి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికి, మన అందరి స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బెదురు మల్లేశం, నకిర్త రాజమల్లు,బెదురు నర్సింలు, కంతుల కొమురవెల్లి, బొల్లు మహేష్, యాదగిరి, జక్కుల సంపత్, ఓరుగంటి ప్రశాంత్, ముత్యాల ప్రశాంత్, బెదురు శ్రీనివాస్, ఎట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినికి బీమా నగదు అందజేత

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఐలేని మహేందర్‌రెడ్డి అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. బుధవారం పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ.81,609లు బీమా నగదును మృతుని నామినికి అందజేశారు. పొదుపు సంఘ సమితి అధ్యక్షుడు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గణకుడు బండారు రాజేందర్, సంఘాధ్యక్షుడు సంగరవి, ఉపాధ్యక్షుడు వాసిమల్ల రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శలో ప్రవేశాలకు 7న పరీక్ష

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు హర్షిత కౌర్ బుధవారం తెలిపారు. 6వ తరగతికి ఉదయం 7 నుంచి 10వ తరగతికి మధ్యాహ్న సమయంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకుని సిద్దంగా ఉండాలని హర్షిత్ కౌర్ సూచించారు.

మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ -నంగునూరు



ఎంపీ స్థానాలలో మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జ్ దేవులపల్లి రాజేందర్ కోరారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అత్యంత ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు సముచిత స్థానం కల్పించలేదని ఆరోపించారు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి పార్లమెంటు స్థానాలు మాల వర్గానికి కేటాయించి ఒక్క ఎం.పీ స్థానాన్ని కూడా మాదిగలకు ఇవ్వని కాంగ్రెస్ మాదిగ ద్రోహుల పార్టీగా మిగిలి పోయిందని హెచ్చరించారు. స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాదిగ నాయకులను ఎదగకుండా తీవ్రంగా అణచి వేశారని విమర్శించారు. తాటికొండ రాజయ్య, పసునూరి దయాకర్, ఆరూరు రమేష్, రామగళ్ళ పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య లాంటి నాయకులను ఎదగకుండా అడ్డుకున్న చరిత్ర కడియం శ్రీహరిదని మండిపడ్డారు.

మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్


నవతెలంగాణ-సిద్దిపేట



మాదిగలకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక ఎం.పీ సీటు కూడా కేటాయించకపోవడమేమిటని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బెల్లే రాములు, ముత్యాల కనకయ్య ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీ.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో అన్ని విధాలుగా అన్ని పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడం సరికాదన్నారు. తెలంగాణలో ఉన్న మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలలో ఒక్క మాదిగకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదన్నారు. ఇన్ని రోజులు మాల అని చెప్పుకొని ఈరోజు మాదిగ ఉప కులమని చెప్పుకోవడం కడియం శ్రీహరికి తగదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఇన్ని రోజులు మాదిగలకు సరైన అవకాశాలు కల్పించిందని ఇక ముందు కూడా కల్పిస్తుందన్నారు. బీ.ఆర్.ఎస్ ఇప్పటికే మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఎంపీ టికెట్ కేటాయించిందని, అదే కాకుండా వరంగల్‌లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కేటాయిస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సదిమల కనకయ్య, ఎర్ర యాదయ్య, కనకయ్య, పెద్ది బిక్షపతి, రాజు, అశోక్ పాల్గొన్నారు.

మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉంది

నవతెలంగాణ-చేర్యాల



మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉందని చేర్యాల సిఐ ఎల్ శ్రీను తెలిపారు. తెలంగాణ సైబర్ సెల్ టీ4సీ ఆదేశాల మేరకు బుధవారం సైబర్ జాగ్రూక్త దివస్ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో సైబర్ నేరాల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల పై చేర్యాల ఎస్ ఐ దామోదర్ తో కలిసి సీఐ శ్రీను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. టెక్నాలజీ బాగా పెరిగిందని, టెక్నాలజీ మంచి గురించి అందిపుచ్చుకోవాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ పోలీసులు సైబర్ సెల్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, తెలిసిన వారెవరైనా, బంధువులు, స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, హుస్నాబాద్ షీ టీం బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నవవధువుకు పుస్తే మట్టెలు అందజేత



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోరివి వెంకటమ్మ మదారి దంపతుల కూతురు మాధవి (సోని) వివాహానికి బుధవారం పుస్తే మట్టెలను మర్కూక్ బీఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కానమైన రాజు, సతీష్, బచ్చలి జహంగీర్,కిషన్, తదితరులున్నారు.